నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
మంగళవారం | 02 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని రేగులపల్లి గ్రామానికి చెందిన జీల లింగం ఇటీవల ఆనారోగ్య కారణాలతో మృతి చెందాడు. సోమవారం మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యానారాయణ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాయకులు ముక్కీస రత్నాకర్ రెడ్డి, ఒగ్గు దామోదర్,పులి క్రిష్ణ,మంకాలి ప్రవీన్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, జంగిలి తిరుపతి, రంగోని రాజు, గ్రామస్తులు అయన వెంట ఉన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న ముస్లిం సిబ్బంది ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఎంతో భక్తి శ్రద్ధలతో నెల రోజుల పాటు నిష్టగా ఉపవాస దీక్ష చేస్తారని.. సోమవారం పోలీసు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆహ్వానించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొని సిబ్బందితో కలిసి భోజనం చేశారు. వారికి వారి సభ్యులందరికీ ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖశాంతుల నివ్వాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు. ఎస్పీ సంజీవరావ్, డీఎస్పీలు సత్యయ్య గౌడ్, రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రామ్ మోహన్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్స్, ముస్లిం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ 132/33కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల నేపథ్యంలో ఈనెల 2న డివిజన్ పరిధిలోని పలు సబ్ స్టేషన్లలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ డీఈ లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ లో మరమత్తుల కోసం మంగళవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు డివిజన్ పరిధిలోని రంజోల్, పస్తాపూర్, అల్గోల్, దిగ్వాల్, వెంకటాపూర్, సజ్జాపూర్, మాచనూర్, జరా సంఘం, ఎల్గోయి, జీర్లపల్లి, చీలపల్లి, రాయికోడ్, కర్చల్, మహబద్బూర్, సింగీతం, న్యాల్కల్, హద్నూర్, డప్పురు, చాల్కి ,మెటల్ కుంట, మామిడిగీ, మీర్జాపూర్, సత్వార్, ధనసిరి , బూచినెల్లి,చిన్న హైదరాబాద్, మల్చల్మ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారన్నారు.వినియోగదారులు గమనించి సహకరించాలని డీఈ కోరారు.



నీలం మధుకు భారీ మెజార్టీ సాధిస్తాం..

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో భారీ మెజారిటీ సాధించేలా పనిచేస్తామని బొల్లారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అంతిరెడ్డిగారి అనిల్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పటాన్ చెరు అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని బొల్లారంకు చేరుకున్న నీలం మధు అనిల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొల్లారం పరిధిలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని విజయాన్ని అందుకునేందుకు కృషి చేస్తామని నీలం మధుకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

నవోదయ 9వ తరగతి ప్రవేశాల ఫలితాలు విడుదల

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయ కేంద్రంలో 2024-25 విద్యా సంవత్సరానికై తొమ్మిదో తరగతిలో ఉన్న పరిమిత ఖాళీల భర్తీకి ఫిబ్రవరి 10న జరిగిన ప్రవేశ ఎంపిక పరీక్ష ఫలితాలు ప్రకటించబడ్డాయని విద్యాలయ ప్రిన్సిపాల్ డి .రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మొత్తం ఎనిమిది మంది విద్యార్థులతో కూడిన లిస్ట్ తమకు అందిందన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ, వర్గల్, వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో అప్లికేషన్స్ డౌన్లోడ్ చేసుకుని వాటిని పూర్తి చేసి విద్యాలయానికి సబ్మిట్ చేయాల్సి ఉంటుంద న్నారు. www.jnvmedak.com ఏప్రిల్ 8వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఈ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఎంపిక కాబడిన అభ్యర్థులందరికీ సమాచారాన్ని ఫోన్ ద్వారా తెలియజేసినట్టు చెప్పారు.

మల్లన్న ఆలయ బుకింగ్ ఆదాయం రూ.61లక్షలు



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ బుకింగ్ ఆదాయం రూ.61,60,488 సమకూరినట్టు ఆలయ ఈవో బాలాజీ శర్మ సోమవారం తెలిపారు. 11వ వారం సందర్భంగా బోనాలు, పట్నాలు, ప్రసాదాల విక్రయం, విఐపి, వివిఐపి దర్శనాలు, అర్చన అభిషేకం, ద్వారా 30వ తేదీన రూ. 3,68,684, 31న రూ.51,91,804, 1వ తేదీన సుమారు రూ.6,00,000 ఆదాయం సమకూరింది.



ప్రభుత్వాసుపత్రిలో పందుల స్వైర విహారం

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ ప్రభుత్వ దవాఖానలో పందులు స్వైరం విహారం చేస్తున్నాయి. గురువారం సాయంత్రం ఆసుపత్రి సిబ్బంది గేటుకు తాళం వేసి వెళ్లిపోయారు. అయితే ఊర పందులు ఆసుపత్రిలో ఉండగానే తాళం వేసి వెళ్లడంతో.. ఆసుపత్రి అవరణలో స్వైరవిహారం చేశాయి. శుక్రవారం గుడ్ ఫ్రైడే, శనివారం, ఆదివారం సెలవులు కావడంతో మూడ్రోజుల పాటు పందులు ఆసుపత్రిలోనే యథేచ్ఛగా తిరిగాయి.

మృతురాలి కుంటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని మర్కుక్ గ్రామానికి చెందిన చెందిన కణమైన పద్మ (53) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. సోమవారం మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొర్సు శ్రీనివాస్‌రెడ్డిలు మృతురాలి కుటుంబ సభ్యులను వేరు, వేరుగా పరామర్శించి ఇరుపార్టీల నాయకులు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యాక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, నాయకులు జితేందర్ రెడ్డి, మాధవరెడ్డి, ఆకుల అనిల్ స్వామి తదితరులున్నారు.

తాళం వేసిన ఇండ్లలో దొంగల బీభత్సం

ఎస్సై అపూర్వ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లిన వారి ఇండ్లలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడిన ఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాల గ్రామంలో మంగళవారం జరిగింది .ఎస్ఐ అపూర్వ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తోర్నాల గ్రామానికి చెందిన వల్లపు ఉషశ్రీ, వల్లపు లక్ష్మీలకు చెందిన ఇరువురి కుటుంబాలు బంధువుల పండుగలు ఆదివారం వెళ్లిపోయారు. దీంతో ఆదివారం రాత్రి దుండగులు ఇరువురి ఇంటి తాళాలను పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. వల్లపు ఉషాశ్రీ ఇంటి నుండి బంగారు ఆభరణాలు, 32 తులాల వెండి ఎత్తుకెళ్లారు. అదేవిధంగా వల్లపు లక్ష్మి ఇంటి నుంచి ఏడున్నర గ్రాముల బంగారం, 40 వేల నగదు 70 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. దీంతో సోమవారం ఉదయం గమనించిన స్థానికులు సమాచారం మేరకు ఇంటికి వచ్చిన ఉషశ్రీ, లక్ష్మీలో ఇంట్లో దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

వరి దిగుబడి తగ్గే ఛాన్స్..



- మండలంలో 10 వేల ఎకరాల్లో వరి సాగు
- బోనస్ కలిపితే క్వింటాకు రూ.2703

నవతెలంగాణ-కొమురవెల్లి

మండలంలో వరి పంటలు కోతకు వచ్చాయి. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావడంతోరైతులు ప్రభుత్వం ఇచ్చే రూ 500 ల బోనస్ పైనే ఆశలు పెట్టుకున్నారు. కొమురవెల్లి మండలంలో యాసంగి పంటగా ప్రధానంగా వరి పంటను మాత్రమే సాగు చేశారు. మం డలంలో తపాస్ పల్లి రిజర్వాయర్ నీటితో చెరువులను నింపడంతో నీటి వసతి అధికంగా ఉండి పెద్ద మొత్తంలో రైతులు వరి పంటల పైనే ఆధారపడ్డారు. వ్యవసాయ అధి. కారుల లెక్కల ప్రకారం 11 గ్రామాల రైతులు సుమారుగా 10,315 ఏకా రల్లో వరి సాగు చేసారు.రాష్ట్రంలో అనేక చోట్ల భూగర్భ జలాలు అడుగంటి కరువు ప్రభావంతో పంటలు ఎండి పోతున్నా మండలంలో కరువు ప్రభావం పెద్దగా లేదు. వివిధ కారణాలతో కొద్ది ఎకరాల్లో మాత్రమే పంటలు ఎండిపోయాయని సమాచారం. మండలంలో ఉన్న నీటి వసతితో ఆరుతడి పంటలైన మొక్కజొన్న, కూరగాయలు లాంటి పంటలు పండించే అవకాశం ఉన్న కోతుల బెడద కారణంగానే అత్యధికంగా వరి పంట పై మొగ్గు చూపుతున్నామని రైతులుచెబుతున్నారు.

పెట్టుబడి ఎక్కువ.. దిగుబడి తక్కువ

ఈసారి అనేక కంపెనీలకు చెందిన హైబ్రిడ్ రకాలనే అధికంగా చేసినట్టు తెలుస్తుంది. వీటితో పాటు ఓపి వెరైటీలైన ఐఆర్ 64,1010, రకాలను కొంతమేరసాగు చేశారు.అనేక వ్యయ ప్రయాసల కోర్చి పంట పండించిన ఆశించిన మేర దిగుబడులు వచ్చే పరిస్థితి లేదని రైతులు చెప్తున్నారు. స్వంత పొలం ఉన్నరైతు ఒక్క ఎకరం వరి సాగు చేస్తే 25 వేల వరకు పెట్టుబడి అవుతుంది. కౌలు రైతులకు మరో రూ. 5 వేలు పెరుగుతుంది.ఈ యాసంగి మొగి పురుగు ఉధృతి కారణంగా పై మందులకు రూ.6 నుంచి 8 వేలు అదనంగా ఖర్చు చేశారు. రైతన్నకు అన్ని పరిస్థితులు అనుకూలిస్తే ఎకరాకు సుమారు 28 నుంచి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుత పరిస్థితులల దృష్ట్యా 20 క్వింటాళ్ల దిగుబడికి మించదని రైతులు అంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వడ్లకు ఇస్తానన్న క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తే కొంత ఊరట లభిస్తుందని రైతులు భావిస్తున్నారు. కేంద్రం చెల్లించే మద్దతు ధరలు "ఏ" గ్రేడ్ వడ్లకు క్వింటాకు రూ.2203, "బి" గ్రేడ్ కు రూ .2183 లుగా ఉన్నాయి. ఉదాహరణకు ఒక్క రైతుకు ఎకరా పొలంలో సరాసరి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తే ఏ గ్రేడ్ ధర ప్రకారం రూ. 44,060లు వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం అ రైతు పండించిన 20 క్వింటాళ్ల వడ్లకు రూ. 500 లెక్కన బోనస్ ధర చెల్లిస్తే అదనంగా మరో రూ.10, వేలు కలిసి వస్తుంది. బోనస్ కొరకు రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

బోనస్ ఇస్తేనే బాగుంటుంది..



నేను నాలుగు ఎకరాల పొలం కౌలుకు తీసుకొని వరిసాగు చేస్తున్నాను. ఎకరాకు రూ.15 వేలు కౌలు చెల్లిస్తా, ఈ యాసంగి మొగి పురుగు సోకి ఖర్చు ఎక్కువైంది. పంట దిగుబడి బాగా తగ్గే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ వడ్లకు బోనస్ ఇస్తానని ఎన్నికల ముందు చెప్పింది. చెప్పిన మాట ప్రకారం రూ.500 లు చెల్లిస్తేనే పెట్టుబడి ఖర్చులు పోను మాకు కొంత మిగిలితే నే బతుకుతెరువు ఉంటుంది.

\- తేలు నర్సింలు, ఐనాపూర్

అష్ట కష్టాలు పడుతున్నాం బోనస్ చెల్లించాలి



పంటలు పండించేందుకు అష్ట కష్టాలు పడుతున్నాము,3 ఎకరాలు వరి పంట వేసాను, ఈ సారి దిగుబడి తగ్గుతుంది. మిగులు ఉండదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్వింటాలు వడ్లకు రూ. 500 ల బోనస్ ఇస్తామని మాట ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం వరి పంట కు మద్దతు ధర మీద బోనస్ చెల్లించాల్సిందే లేకుంటే రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తుంది.

-బద్దిపడగ కృష్ణారెడ్డి, మర్రిముచ్చాల

మానవ విలువలను కాపాడుతున్నది కాంగ్రెస్ పార్టీనే..

nవతెలంగాణ-జహీరాబాద్





రాజ్యాంగాన్ని గౌరవిస్తూ.. మానవ విలువలను కాపాడుతున్నది కాంగ్రెస్ పార్టీనేనని.. ఆ పార్టీని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం స్థానిక ఫ్రెండ్స్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తమ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని.. రానున్న రోజుల్లో కార్యకర్తలకు సముచిత గౌరవం లభిస్తుందన్నారు. ప్రతీ గ్రామంలో ఐదు మందితో కూడిన ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీల ద్వారా గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ పెంచే బాధ్యత వారిపైనే ఉంటుందన్నారు. నష్టాల్లో రాష్ట్రాన్ని అప్పగించిన ప్పటికీ తాము ఇచ్చినటువంటి హామీలన్ని ంటిని అమలు పరిచేందుకు అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నా మన్నారు. ప్రజలకు భారంగా మారిన ధరణిని మార్చేందుకు అన్ని విధాల ప్రయ త్నాలు కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు భారంగా మారిన జీవో 317, జీవో 46 లను మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో అల్లం, చెరకు పంటలకు మద్దతు ధరా ఇప్పించడంతోపాటు.. ట్రైడెంట్ పరిశ్రమ బాకీ ఉన్న రూ.7కోట్లను రైతులకు ఇప్పించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌కు జహీరాబాద్ నియోజకవర్గం నుండి 40 వేల మెజార్టీఇవ్వాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. నేడు రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నదన్నారు. ఎస్సీ, ఎస్టీ మైనారిటీ అన్ని వర్గాల వారికి కూడా నష్టం చేకూరుతుందన్నారు. అన్ని వర్గాల సమూహమే కాంగ్రెస్ పార్టీ కనుక అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మదన్మోహన్లు మాట్లాడుతూ.. తమతమ నియోజకవర్గాల్లో పార్లమెంట్ అభ్యర్థిగా భారీ మెజార్టీ ఇచ్చే బాధ్యత తమదేనని అన్నారు. సభ అధ్యక్షులు జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ,, ముఖ్యమంత్రి ఎన్నో సూచనలు చేశారు. ఆ సూచనల ఆధారంగానే సంక్షేమ కార్యక్రమాలు కార్యకర్తలకు కాపాడే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపీ అభ్యర్థి సురేష్ షట్కార్ మాట్లాడుతూ.. 10 ఏండ్లు ఎంపీగా ఉన్న బీబీ పాటిల్ ఏవర్గ సంక్షేమానికి కూడా కృషి చేయలేదని అన్నారు. జహీరాబాద్ హైదరాబాద్ అకోలా రోడ్డను ఫోర్ వైస్ చేసిన ఘనత తమ ప్రభుత్వాన్నిదే అన్నారు. జహీరాబాద్ ప్రాంతానికి నిమ్స్ తీసుకువచ్చిన ఘనత కూడా తమదే అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మాలా జగ్గారెడ్డి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి, డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి, భాస్కర్ యాదవ్, నరసింహారెడ్డి, హనుమంతరావు పాటిల్, మహమ్మద్ మక్షుద్ , ఖాజామీయా, జాఫర్, శేఖర్, గౌని శివ కుమార్, బెజగం సతీష్ అనంత నవీన్ కుమార్ ఏఎంసీ చైర్మన్ సాయిచరణ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ : మంత్రి

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి ఖజార్ పండ్లను తినిపించి.. రంజాన్ ఒక్కపొద్దు విడిపించారు. నాయకులందరూ ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- మొదటి రకం రూ.2203, సాధారణ రకం రూ.2183

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యందు ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన యాసంగి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్ సూర్య మండల అధికారులతో కలిసి సోమవారం ప్రారంభించారు.కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం క్వింటాళుకు మొదటి రకం రూ.2203,సాధారణ రకానికి రూ.2183 మద్దుతు ధర ప్రభుత్వం నిర్ణయించిందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఓ సూచించారు.మార్కెటింగ్ డీపీఎం కరుణాకర్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,సూపరిండేంట్ అంజయ్య, ఎంపీఓ విష్ణువర్ధన్,ఏఓ సంతోష్, ఏఈఓలు,మార్కెట్ యార్డ్ సిబ్బంది,సీసీలు,వీఓఏలు హజరయ్యారు.

ఆయిల్‌పామ్ తోటలు పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

నవతెలంగాణ-జగదేవపూర్



మండలంలోని చాట్లపల్లి గ్రామంలో సాగుచేసిన ఆయిల్ పామ్ తోటలను జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ సోమవారం పరిశీలించి.. రైతులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల వరకు అధికంగా నమోదు అవుతున్నాయి.. కాబట్టి ఆయిల్ పామ్ తోటలో ఒక్కొక్క మొక్కకు 300 నుండి 350 లీటర్ల నీటిని అందించాలన్నారు. నీటిని సరఫరా చేయు డ్రిప్పు పైపులను శుభ్రం చేసుకుని నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఆయిల్ పామ్ మొక్కల దగ్గర పొడిగా ఉంటే.. ఎలుకలు ఎక్కువగా వచ్చి నష్టపరుస్తాయన్నారు. ఆయిల్ పామ్ మొక్కలకు ఇప్పుడు బెట్ట పరిస్థితులు వచ్చినట్లయితే తరువాత మగ గెలలు అధికంగా వస్తాయన్నారు. దీనివల్ల దిగుబడులు తగ్గిపోతాయన్నారు. ఆయిల్ పామ్ మొక్కల పచ్చటి ఆకులను కత్తిరించకూడదన్నారు. దీనివలన మొక్కలలో ఆహారం తయారు చేసుకునే సామర్థ్యం తగ్గి దిగుబడులు తగ్గుతాయన్నారు. అలాగే వరిలో ప్రస్తుత పరిస్థితుల్లో మెడ విరుపు తెగులు నివారించుకొనుటకు ట్రై సైక్లోజోల్ 70 నీటి శాతం మందును ఎకరానికి 120 గ్రాములు లేదా ప్రొపికొనజోల్ 25ఈసీ మందును ఎకరానికి 200 -250 గ్రాములు పిచికారి చేసుకోవాలన్నారు. రైతులు పత్తి మోడులను, చేలల్లో అలాగే వదిలి వేసినట్లయితే వచ్చే వానాకాలంలో గులాబీ రంగు పురుగు అధికంగా వచ్చి పంటను నష్టపరిచే అవకాశం ఉందన్నారు. కాబట్టి పత్తి మోడులను పీకించి తగులబెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి కృష్ణమూర్తి మరియు రైతులు పాల్గొన్నారు

రాజకీయాల్లో మచ్చలేని చంద్రుడు 'నీలం'

నవతెలంగాణ-పటాన్‌చెరు



రాజకీయాల్లో మచ్చలేని చంద్రుడు.. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అని ప్రముఖ సింగర్ నల్గొండ గద్దర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కోసం నీలం మధు ముదిరాజ్ పై నల్గొండ గద్దర్ రాసిన పాటకు సంబంధించిన సీడీని హైదరాబాదులో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నల్గొండ గద్దర్ మాట్లాడుతూ.. బడుగు జీవుల అభ్యున్నతి కోసం పార్లమెంటులో గల మెత్తాలంటే మన బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజును పార్లమెంటుకు పంపాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. గత కొన్ని ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బీద ప్రజలకు అండగా నిలబడుతున్న నీలం మధు లాంటి నాయకుడు పార్లమెంటుకు వెళ్తే ప్రజల తరపున గొంతెత్తి మన హక్కులను సాధించుకోవచ్చన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఓటర్లంతా విజ్ఞతతో ఆలోచించి మన ఇంటి బిడ్డ నీలంకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కొండపాక



మండల పరిధిలోని కొనాయిపల్లి గ్రామానికి చెందిన వడ్డే ఐలయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కోనాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.6వేలు నగదు , 25 కిలోల బియ్యం అందజేశారు. ఆయన వెంట ఉపేందర్ గౌడ్, గ్రామ బీఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు గుర్రాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్న కామరాతి భ్రమరాంబ పరిణయం

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మల్లన్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం మల్లన్న కామరాతి భ్రమరాంబ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ముక్కోటి దేవతల ఆశీస్సులతో ఒగ్గు కళాకారుల మంత్రోచ్చరణల మధ్య మల్లన్న భక్తుల నిరాజనాలతో మల్లన్న కళ్యాణ మహోత్సవం అంబరాన్నింటింది. ఉదయం యాదవ కులస్తుల ఆధ్వర్యంలో బోనాలు కళ్యాణ పట్టు వస్త్రాలు కానుకలు డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా వచ్చి మల్లన్న కామరాతి భ్రమరాంబలకు సమర్పించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఉదయం బిజెపి నాయకులు మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ అప్పాల స్వరూప మల్లేశం, యాదవ సంఘం పెద్దలు అబ్బయ్య, కొమురయ్య, మల్లేశం, బాలయ్య, వెంకటేశం,చంద్రం, కనకయ్య, యాదగిరి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పీఏసీఎల్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రత్యేక అధికారి కిరణ్

నవతెలంగాణ-తొగుట

రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాలలో అమ్ముకోవా లని నీటి పారుదల శాఖ ఏఈ, రాంపూర్ ప్రత్యేక అధికారి కిరణ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాంపూర్ వాగు గడ్డ వద్ద వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దివ్య, ఆర్.ఐ అశోక్‌రాజ్, ఏ.ఈ.ఓ రాజేష్, సీఈఓ గంగా రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



కూచిపూడి కళాకారుడు అభిలాష్ రెడ్డికి ఆదియోగి అవార్డు

నవతెలంగాణ-సిద్దిపేట

కూచిపూడి కళాకారుడు అభిలాష్ రెడ్డికి వేములవాడ లో జరిగిన ఉగాది పురస్కారాలు వేడుకలలో ఆది యోగి అవార్డును కూచిపూడి కళాకారుడు, డాక్టర్ కళా అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన కల్చరల్ డాన్స్ ఫెస్టివల్ లో సిద్దిపేట నాట్యమయూరి కూచిపూడి అకాడమీ విద్యార్థులు ప్రదర్శన ఇచ్చినట్లు తెలిపారు. పాల్గొన్న విద్యార్థులకు నటరాజ స్వామి అవార్డు అందించినట్లు తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
మంగళవారం | 02 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

వరికుప్పల లింగయ్యకు గౌరవ డాక్టరేట్



నవతెలంగాణ-రామచంద్రాపురం

ఉమ్మడి మెదక్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు వరికుప్పల లింగయ్యకు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందించింది. ఎన్నో ఏండ్లుగా లింగయ్య సమాజసేవ చేస్తున్నారు. దాన్ని గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూని వర్సిటీ గౌరవ డాక్టరేట్ ను అందించిందని సోమవారం పలువురు ఆయనను ఘన ంగా సన్మానించారు. మాజీ ప్రోటెం చైర్మెన్ భూపాల్‌రెడ్డి, భారతీనగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కుమార్ గౌడ్, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్,యూత్ అధ్యక్షులు నరసింహ, కుతుబుద్దిన్ తదితరులు లింగయ్యను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ సర్పంచ్ అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లి మాజీ సర్పంచ్ పుండరీకం అంత్యక్రియల్లో ఆందోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పాల్గొని పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో బీఆర్ఎస్‌కు వెన్నుదన్నుగా ఉండి.. పార్టీ పట్ల అంకితభావంతో, విధేయతతో పార్టీ పటిష్టతకు ఎంతగానో కృషి చేసిన వ్యక్తి మృతి చెందడం పార్టీకి తీరని లోటు అన్నారు. దుఃఖ సాగరంలో ఉన్న ఆ కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటామన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు, ఎంపీపీ పత్రి కృష్ణవేణి భర్త నర్సింలు, వైస్ ఎంపీపీ భర్త బసవరాజ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శివాజీ రావు, గొల్ల కురుమ సంఘం నాయకులు మల్లేశం, గుండయ్య తదితరులు ఉన్నారు.



రేపటి నుంచి ప్రత్యేక ఓటరు చైతన్య కార్యక్రమాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

రేపటి నుంచి ఈనెల 30వ వరకు ప్రత్యేక ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సోమవారం కలెక్టరెట్‌లోని సమావేశమందిరంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు ఎన్నికలు నోడల్ అధికారులతో స్వీప్ కార్యక్రమాల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో అత్యధిక మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా శతశాతం పోలింగ్ జరిగేలా ఈ కార్యక్రమాలు రూపొందించినట్టు చెప్పారు. కలెక్టరేట్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమ ంలో స్వీప్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం జిల్లాలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు, డీపీఓలు, ఏఈఆర్‌వోలు, బీఎల్వోలు, బీఎల్ఓ సూపర్వైజర్లు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రేపు అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ఓటరు చైతన్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అయా గ్రామాల ఓటరు జాబితాను బీఎల్వోలు ప్రదర్శించాలన్నారు. నాలుగో తేదీన పారిశ్రామిక ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈనెల 6 ,20 ,21, మే నెల 4, 5 తేదీలలో పట్టణ ప్రాంతాలలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, గెటడ్ కమ్యూనిటీలలో ఆయా ప్రాంతాల బిఎల్వోలు, మున్సిపల్ కమిషనర్లు కలిసి ఓటరు చైతన్య కార్యక్రమాల నిర్వహణతో.. పాటు పోలింగ్ తేదీ, పోలింగ్ స్టేషన్‌లు ఎక్కడెక్కడ ఉన్నాయో ఓటర్లందరికి తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకుని యువ ఓటర్ల కోసం ఏప్రిల్ 16వ తేదీన వివో ఓటర్లతో 2కే రన్ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాలతో పాటు మున్సిపాలిటీలలో నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 18 తేదీన మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకొనే యువ ఓటర్లతో నియోజకవర్గ కేంద్రాలలో సైకిల్ ర్యాలీ నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 19వ తేదీన జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు వినియోగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 10వ తేదీన మహిళా ఓటర్ల చైతన్యం కోసం స్వయం సహాయక సంఘాలు జిల్లా సమైక్య మండల సమాఖ్య గ్రామ సమైక్యలలో రంగోలి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు 19వ తేదీన రైతులు రైతు కూలీల ను ఓటు హక్కు వినియోగించు కునేల చైతన్య పరచడం కోసం ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించాలన్నారు. 22వ తేదీన ట్రాన్స్లేటర్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు 29వ తేదీన ఇంటింటికి తిరిగి ఓటు హక్కు వినియోగించుకునేలా ఫామ్ 12డి లను వికలాంగులకు సీనియర్ సిటిజెన్లకు అందించాలన్నారు. 30వ తేదీన అన్ని పాఠశాలలో కాలేజీలలో ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యత, ఓటింగ్ సంబంధిత ఇతర అంశాలపై అవగాహన కార్య క్రమంలో సహాయ ఎన్నికల అధికారులు ఎంపీడీవోలు ఎంఈవోలు ఆధ్వర్యంలో నిర్వహించాలని సూచించారు. స్వీప్ 2024 కార్యక్రమంలో భాగంగా 18 సంవ త్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం తమ పేరు నమోదు చేసుకునేలా ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వ హించడంతోపాటు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునేలా ఈ మూడో ఈనెల మూడవ తేదీ నుంచి 30వ తేదీ వరకు వివిధ రకాల చైతన్య కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బిఎల్‌ఓలు ఎంపీడీవోలు ఏఈఆర్వోలు ఏఆర్వోలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం సభా వేదికల ఏర్పాటు మంచినీటి వసతి ఏర్పాటు ట్రాఫిక్ నియంత్రణ తదితర కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఓటరు ఎలాంటి ప్రలో భాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగిం చుకునేలా ఈ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, స్వీప్ నోడల్ అధికారి జగదీరెడ్డి, ఎన్నికలనోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సైబర్ నేరాలకు గురైతే 1930కి కాల్ చేయండి

నవతెలంగాణ-సంగారెడ్డి

సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలని, సైబర్ భాదితులకు మెరుగైన సేవలను అందించేదుకు సైబర్ వారియర్స్ ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. సైబర్ వారియర్స్‌కు ఫోన్స్, సిమ్స్‌ను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు.. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, అదనపు డీజీపీ శిఖా గోయల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పోలీసు స్టేషన్‌లలో సైబర్ వారియర్స్‌ను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక ఫోన్స్, సిమ్స్ అందించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలకు గురైన వ్యక్తులు 1930 కి కాల్ చేసి గాని, ఎన్సీఆర్పీ పోర్టల్ ద్వారా గాని ఫిర్యాదు నమోదు చేసుకున్న అనంతరం వారి అప్లికేషన్ స్టేటస్‌ను తెలుసుకోవడానికి తిరిగి 1930 కాల్ చేసిన వెంబడే తమ ఏరియాలో గల సైబర్ వారియర్‌కు సులువుగా ఫోన్ కనెక్ట్ అవుతుందన్నారు. తద్వారా అప్లికేషన్ స్టేటస్ తెలుసుకోవడానికి వీలుంటుందన్నారు. జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాల్ని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి సైబర్ సెల్ ఇంచార్జ్ డియస్పి వేణుగోపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రవి, టెక్నిషన్ రాజలింగం గౌడ్, సైబర్ వారియర్స్ టీం తదితరులు పాల్గొన్నారు.



ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మీర్ఖాన్‌పేట గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ కారంగుల యోహాన్ కుమారుడు సీమోను ఎంగేజ్మెంట్ కార్యక్రమం అల్లాదుర్గం మండలంలోని మాందాపూర్ గ్రామంలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ మీర్ఖాన్‌పేట గ్రామ పెద్దలు యువకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ముందస్తు వివాహ శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అన్నారావు పంతులు, బొక్క సాయిలు, ఈడ్గీ రాజు గౌడ్, మాజీ వార్డు మెంబర్ కూలి నాందేవ్, రిపోర్టర్ ప్రవీణ్, దయాకర్, ఎన్.నరసయ్య, ప్రదీప్ కుమార్, బేకరీ తిమోతి, రాపర్తి శ్రీనివాస్, రత్నయ్య, ఇంద్రనగర్ సాయిలు, మిల్క్,చక్కని తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం ఎంపీపీ పీఠం ఎక్కేదెవరో?

ఎగురేసుకుపోయేదెవరో?

నేడే అవిశ్వాస సమావేశం

జిన్నారం ఎంపీపీ పీఠం ఎక్కేదెవరూ.. ఎగురేసుకుపోయేదెవరో అని మండలంలో సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. గత కొన్ని రోజులుగా అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య ఈ అంశంపై తీవ్ర పోటీ వాతా వరణం నెలకొన్నది. ఈ క్రమంలో అధికారులు నేడు(మంగళవారం) అవిశ్వాస తీర్మానంపై సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. దీంతో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు నేటితో తెరపడనున్నది. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నేటి ఉదయం 11 గంటలకు అవిశ్వాస సమావేశాన్ని నిర్వహించనున్నారు.



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల సంఖ్య 8 కాగా.. గత ఎంపీటీసీల ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పక్షం, బీఆర్ఎస్ పక్షం నాలుగు ఎంపీటీసీ స్థానాలను గెలుచుకున్నది. డ్రా పద్ధతిలో ఎంపీపీ అధ్యక్షులుగా వావిలాల ఎంపీటీసీగా గెలిచిన దమ్మగౌని రవీందర్ గౌడ్ అధ్యక్షులుగా ఊట్ల ఎంపీటీసీ గంగు రమేష్ ఉపాధ్యక్షులుగా పదవులను చేపట్టారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పక్షానికి సంబంధించిన ఇద్దరు ఎంపీటీసీలు ఆకుల భార్గవ్, గంగు రమేష్‌లు గులాబీ దళంలో చేరిపోవడం.. తదనంతరం బీఆర్ఎస్‌కు చెందిన కూరబోయిన లావణ్య కాంగ్రెస్ పక్షంలో చేరడంతో జిన్నారం మండల రాజకీయం రసకందాయానికి చేరింది. ఈ క్రమంలోనే గత ఫిబ్రవరి 2న జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ పై గులాబీ దళానికి చెందిన ఎంపీటీసీలు పలువురు అవిశ్వాసానికి లేపారు. ఈ నేపథ్యంలోని అప్పట్లో సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డికి ఎంపీటీసీలు ఆకుల భార్గవ్ వెంకటేశం గౌడ్, బత్తుల సంతోషి, ఎలిమెల స్వాతి, గంగు రమేష్ లు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ పై అవిశ్వాసానికి సంబంధించిన ఫిర్యాదులు చేశారు. దరిమిలా ఫిబ్రవరి 26న అవిశ్వాస సమావేశానికి సంబంధించిన తేదీని అప్పట్లో ఖరారు చేసి అధికార యంత్రాంగం ఎంపీటీసీలకు అవిశ్వాస సమావేశానికి సంబంధించిన నోటీసులను పంపిణీ చేశారు. ఈ క్రమంలోనే జిన్నారం ఎంపీపీ దమ్మగౌని రవీందర్‌గౌడ్ కోర్టును ఆశ్రయించి అవిశ్వాస సమావేశాన్ని నిలుపుదల చేసేలా కోర్టు స్టే తెచ్చుకున్నారు. అవిశ్వాసం పై ఫిర్యాదులు వెళ్లడం ఆ క్రమంలోనే శిబిర రాజకీయాలకు తెర లేవడం చక చక జరిగిపోయాయి. తదనంతరం గులాబీ దళానికి సంబంధించిన ఎంపీటీసీలు కోర్టును ఆశ్రయించడం తాజాగా అవిశ్వాస సమావేశానికి సంబంధించిన తేదీలు ఖరారు కావడం తెలిసిందే. గత మూడ్రోజుల కిందటి వరకు గులాబీ దళంలో ఉన్న జిన్నారం ఎంపీపీ ఉపాధ్యక్షుడు గంగు రమేష్ కాంగ్రెస్ గూటికి పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణల సారధ్యంలో కాంగ్రెస్ గూటికి చేరిపోవడంతో జిన్నారం మండల రాజకీయం రసకందాయానికి చేరింది. మొత్తం మీద గత అసెంబ్లీ ఎలక్షన్ల గేమ్ చేంజ్ రాజకీయాలకు యూత మివ్వగా పార్లమెంట్ ఎలక్షన్ల సమయంలో ఫలితం ఏమిటో నంటు జిన్నారం మండలంలో రసవత్తరమైన రాజకీయ చర్చ జోరందుకున్నాయి.

దోబూచులాటలో ఎంపీపీ పీఠం ?

జిన్నారం మండల ఎంపీపీ పీఠంపై ముదిరిన దోబూచులాట రాజకీయాలకు నేడు తెర పడనుంది. ఎంపీపీ పీఠం తమదేనంటూ ఇటు కాంగ్రెస్ దళం అటు గులాబీ దళం క్రింది స్థాయి నేతలు ఎవరికి వారి బహిరంగంగా చర్చించుకుంటున్నారు. మొత్తం మీద మళ్ళీ జిన్నారం ఎంపీ పీ పీఠంపై రవీందర్ గౌడ్ ఆసీనుడవుతారా? లేక ప్రతి పక్షాలు ఎంపీపీ పీఠాన్ని ఎగరేసుకుపోతాయా? అనే ప్రశ్నల కు నేటి ఫలితం ఏమొస్తుందోనని ఆసక్తిగా జిన్నారం మండల ప్రజానీకం, రాజకీయ పక్షాలు నాయకులు ఎదురుచూస్తున్నారు.

పేద విద్యార్థుల కోసం రూ.100కోట్లతో ట్రస్ట్

- మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

నవతెలంగాణ-కొండాపూర్

మెదక్ ఎంపీగా గెలిస్తే పేద విద్యార్థులు, బీఆర్ఎస్ కార్యకర్తల పిల్లల చదువుల కోసం రూ.100 కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేస్తానని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి హామీ ఇచ్చారు. పార్టీ సన్నాహక సమావేశంలో భాగంగా సోమవారం ఓ ప్రయివేటు ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతలన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వెంకట్రామిరెడ్డి మాటాడుతూ.. ఐఏఎస్ అధికారిగా ఉమ్మడి మెదక్ జిల్లాలో 11 ఏండ్ల పాటు సేవలు అందించానని, ఇక్కడి ప్రజలతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. సిద్దిపేట ప్రాంతానికి చెందిన సౌమ్యతో పాటు పలువురు పేద పిల్లలను దత్తత తీసుకొని వారు ఉన్నత చదువులు చదువు కునేలా సహకరించినట్లు చెప్పారు. ఎంపీగా తనను గెలిపిస్తే ప్రజలకు అన్ని రకాలుగా సేవచేస్తావ, మెదక్ పార్ల మెంట్‌ను అభివృద్ధి చేస్తానన్నారు. ఏడు నియోజకవర్గాల్లో పార్టీ కార్య కర్తలు ఉపయోగించుకునేలా ఫంక్షన్ హాళ్లనిర్మిస్తానన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే లు,నాయకులు, కార్యకర్తలు తన విజయానికి సహకరించాలని కోరారు.



మెదక్‌ను గెలిచి కేసీఆర్‌కు బహుమతి ఇద్దాం :
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

మెదక్ ఎంపీ స్థానాన్ని గెలిచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు. సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్నదన్నారు. మోసం చేయడమే కాంగ్రెస్ నైజమని విమర్శించారు. మెదక్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించి సత్తాచాటుదామని పిలుపునిచ్చారు.

దేశ ఆర్థికాభివృద్ధి, ప్రగతి బీజేపీతోనే సాధ్యం



నవతెలంగాణ-జోగిపేట

దేశ ఆర్థికాభివృద్ధి, ప్రగతి బీజేపీతోనే సాధ్యమని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. స్థానిక డీఎల్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన అందోల్ నియోజకవర్గం క్రియాశీల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బీజేపీ అత్యధిక స్థానాలు గెలవబోతుందన్నారు. తాను పదేండ్లుగా జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. బీజేపీ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనం తరం ఆయా గ్రామాల బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి, రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి,జహీరాబాద్ పార్లమెంటు ఎన్నికల కన్వీనర్ రవి గౌడ్, బద్దం మహిపాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్, అసెంబ్లీ కోకన్వీనర్ సుమన్, జిల్లా నా యకులు ముత్తిరెడ్డి, జగన్నాథం, ప్రభాకర్ గౌడ్, ప్రభాత్, శ్యామగౌడ్, మండలాధ్యక్షులు శివచందం తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రి కార్మికుల పెండింగ్ వేతనాలివ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్స్ పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 4 నెలల వేతనాలు ఇవ్వాలని సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డీసీహెచ్ఎస్ కార్యాలయంలో ఏవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. జహీరాబాద్, కోహీర్, మిర్జాపూర్, జోగిపేట్ నారాయణఖేడ్, పటాన్చెరువు ప్రాంతాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు గత 4 నెలల నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్న జిల్లా అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. అధికారులు కాంట్రాక్టర్లకు అనుకూలంగా తయారయ్యారని మండి పడ్డారు. కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున కాంట్రాక్టర్స్ పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిలా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలోపనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హె చ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాబు రావు, లక్ష్మీ, రాజేష్, సువర్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

- మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

గెలు పే లక్ష్యంగా ముందుకు సాగాలని మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను కోరారు. పటాన్చెరు అసెంబ్లీ పరిధి బొల్లారం మున్సిపాల్టీలో కాంగ్రెస్ నేతలు, ప్రజా ప్రతినిధులను మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బొల్లారంలోని కౌన్సిలర్ చంద్రారెడ్డి ఇంటికెళ్లి కలిసిన నీలం మధు.. ఎన్నికలవేళ అనుసరించాల్సిన దానిపై నాయకులతో మధు చర్చించారు. గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోంారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి, కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజ్ గోపాల్, చంద్రారెడ్డి, చక్రపాణి, నర్సింహ రాజు, వెంకటయ్య, రమేష్ రెడ్డి, ధర్మ రావు, శంకర్, హరీష్‌రెడ్డి, నర్సింహ, రాజు, సాయి, కాంగ్రెస్ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, ప్రజాప్రతినిధులకు నీలం మధు ప్రత్యేకంగా శాలువాలు కప్పి సన్మానించారు.



పార్లమెంటులో వాయిస్ వినిపించాలి : కౌన్సిలర్ చంద్రారెడ్డి

పార్లమెంటులో వాయిస్‌ను వినిపించాలని మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుతో బొల్లారం మున్సిపాల్టీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పటాన్‌చెరు అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని బొలారానికి చేరుకున్న నీలం మధు.. చంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. కాగా సహాయ సహకారాలు ఉంటే తప్పకుండా పార్లమెంట్లో అడుగు పెడతానన్నారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలోని మల్లికార్జున నగర్ కాలనీలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో 9వ వార్షికోత్సవం వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో గణపతి నవగ్రహ రుద్ర హెూమం, ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు నగేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి,అధ్యక్షులు సత్యనారాయణ, వెంకటస్వామి, జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కృష్ణమూర్తి, శ్రీలత, నరసింహారెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెలే





నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన సంగారెడ్డి కూతురు వివాహం వెంకటాద్రి ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిర్గాపూర్ మండల కేంద్రానికి చెందిన నర్సింగ్‌రావు కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తదనంతరం సిర్గాపూర్ మండలం వంగ్దాల్ గ్రామానికి చెందిన తుకారం పటేల్ కుమారుడు మరియు హమ్మండ్లు కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీలు నరసింహారెడ్డి, రాఘవరెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు రాంసింగ్, ఎంపీటీసీ పుండలిక్, ఆత్మ డైరెక్టర్ మధు, మాజీ అధ్యక్షులు నారాయణరావు, వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి గోపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ సంగారెడ్డి, ఎంపీటీసీ అంజయ్య, మాజీ ఎంపీటీసీ మొగులయ్య, నాయకులు పోత్ రెడ్డి దామోదర్ రెడ్డి,కృష్ణమూర్తి, గోవింద్, శ్రీనివాస్, సంతోష్ పటేల్, భగవాన్ పటేల్, శంకర్ కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

కొడకంచిలో ఎన్ఎస్ఎస్ శిబిరం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని కొడకంచి గ్రామంలో గల హైదరాబాద్ నగరానికి చెందిన ఏవీ కాలేజ్ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పరిసరాల పరిశుభ్రత, శ్రమదానం, రోడ్లు శుభ్రత కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ శిబిరం నేపథ్యంలో విద్యార్థులు ఆసక్తిగా ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 5వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను వారు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో కొడకంచి మాజీ సర్పంచ్ శెట్టి శివరాజ్ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.



గాయపడిన దంపతులకు లక్ష ఆర్థిక సాయం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణం మాజీరావునగర్‌లో నివాసం ఉండే సంతోషి, నాగరాజు దంపతులు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వారికి అయ్యప్ప ఆపద్బాంధవ సేవ సమితి ఆధ్వర్యంలో లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సమితి ఉపాధ్యక్షులు జనప్రియ రాజు గురుస్వామి మాట్లాడుతూ.. పూజలతో పాటు సేవా కార్యక్రమాలకు కోసం సేవాసమితిని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సేవ చేయడంలోనే ఆనందం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి సాహితీ రాము, కోశాధికారి మాణిక్య రెడ్డి, సభ్యులు వెంకన్న నరేష్ కుమార్, శ్రీకాంత్, రాధాకృష్ణ పాల్గొన్నారు.





విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేష్, మహేష్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ మహాసభల్లో పలు తీర్మానాలు చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. అద్దె భవనంలో నడుస్తున్న గురుకులాలకు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, కాళీ ఉన్న వాడెన్ వర్కర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్స్ పోస్టులు భర్తీ చేయాలని, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో పరీక్ష ఫీజులు తగ్గించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగా అవకాశాలు కల్పించాలనే పలు విషయాలపై తీర్మానాలు చేయడం జరిగిందని.. వాటిపై సమరశీల పోరా టాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నేహా రెడ్డి, నాయకులు కార్తీక్, శ్రీవాణి, రాజ్ కుమార్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వ్యవసాయ రంగంలో రాణించాలి



నవతెలంగాణ-చేగుంట

మహిళ రైతులు వ్యవసాయ రంగంలో రాణించాలనే ఉద్దేశంతో విత్తనాలు పనిముట్లను మహిళా రైతులకి అందజేస్తున్నామని సేహగల్ ఫౌండేషన్ అసిస్టెంట్ ప్రోగ్రాం లీడ్ మారుతి, సీనియర్ లీడ్ శృతి సింగ్‌లు అన్నారు. చేగుంట మండలం కిష్టాపూర్ గ్రామంలో సోమవారం సెహగల్ ట్రస్ట్ మెంబర్లు సందర్శించారు. అనంతరం మహిళ రైతులకు రూ.3.40 లక్షల విలువ గల లేసర్ లెవెల్, రూ.40 వేల విలువగల మినీ రైస్ మిల్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ రైతులు వ్యవసాయ రంగంలో రాణించాలని, వారికి విత్తనాలు పనిముట్లను అందిస్తున్నామని, సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అందజేసిన మినీ రైస్ మిల్లును లేజర్ లెవెల్‌ను అగ్రిమెంట్ చేసుకుని వినియోగించుకోవాలని, గ్రూప్ నిర్ణయించిన రేట్ ప్రకారమే వినియోగించుకోవాలని, ప్రతినెల లెక్కపద్దులు చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు, నవనీత్, సలావుద్దీన్, సునీల్, బాలరాజు ,తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఉత్సవాలకు రూ.75,116 లు విరాళం



నవతెలంగాణ-చేగుంట

ఆ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ బాగుండాలని గంప సత్యనారాయణ గుప్తా అన్నారు. చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామ వరదుర్గ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి గ్రామానికి చెందిన గంప సత్యనారాయణ గుప్తా రూ,75,116/లు విరాళంగా ముదిరాజ్ సంఘం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ బస్కే స్వప్న అంజిరెడ్డిలు విగ్రహ దాతలు కాగా, గౌడ సంఘం సభ్యులు రూ.1లక్ష విరాళాలు అందజేశారని ముద్రాజ్ సంఘం ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

స్మశాన వాటిక స్థలానికి హక్కు పత్రం కల్పించాలి

ఆర్డిఓకు కాగజ్ మద్దూర్ గ్రామస్తుల వినతి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో మాల కులస్తులకు సంబంధించిన స్మశాన వాటిక స్థలానికి హక్కుపత్రం కల్పించాలని సీపీఐ(ఎం) నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డికి సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కాగజ్ మద్దూర్ మాల కులస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు మాట్లాడుతూ కాగజ్ మద్దూర్ గ్రామంలో గల సర్వే నంబర్ /61/అ1/1/1/1/1/ లో గల భూమిలో మాల కులస్తులు తాత ముత్తాతల కాలం నుంచి బొందలు పెడుతూ వస్తున్నారన్నారు. అట్టి భూమిపై కొందరు భూస్వాములు తమదంటూ కోర్టులో కేసు వేశారని ఆయన మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం స్పందించి మాల కులస్తులకు సంబంధించిన స్మశాన వాటిక స్థలానికి హక్కు పత్రం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాల కులస్తులు కృష్ణ, సాలయ్య, కుమార్, లక్ష్మయ్య, కుమార్, మల్లేష్, దేవరాజు శోభ, సువర్ణ, యశోదాత ఇతరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ పెద్దిరాజుల విగ్రహ ప్రతిష్ట, కళ్యాణ మహోత్సవం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో ముదిజ్‌ల సంఘం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వనదుర్గ పెద్దమ్మ పెద్ది రాజుల కళ్యాణ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. సోమవారం వనదుర్గ పెద్దమ్మ పెద్దిరాజుల విగ్రహ ప్రతిష్ఠ, అలాగే కళ్యాణ మహోత్సవం వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి కళ్యాణానికి వస్త్రాలు, ఒడిబియ్యం భక్తులు సమర్పించుకున్నారు. కళన్యాసము, క్షేత్రపాలక, బలి ప్రదానము, కళ్యాణ మహోత్సవం, ఆశీర్వాదము, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పురోహితులు మాట్లాడుతూ అమ్మవారికి 41 రోజు ధూప దీపాలతోపాటు, రెండు రకాల నైవేద్యాలను పెట్టాలని, అప్పుడు అమ్మవారు గ్రామ ప్రజలందరినీ ఆశీర్వదిస్తుందని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, పాడి పంటలతో, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని కరీంనగర్ సోమ్లా తండాకు చెందిన హరిలాల్ అన్న కూతురు వివాహ వేడుకలు మకరాజుపేట రోడ్‌లో ఉన్న బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగాయి. ఈ వివాహ వేడుకలకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోమల నారాయణరెడ్డి, పొలం పల్లి గ్రామ అధ్యక్షుడు సిద్ధిరాములు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

మల్లన్న కళ్యాణానికి హాజరయిన చెరుకు



నవతెలంగాణ-నార్సింగి

మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వల్లభాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం మల్లన్న కళ్యాణం గొల్ల కేతమ్మ, బేడలమ్మలతో ఘనంగా నిర్వహించారు. ఒగ్గు కళాకారుల చేత మల్లన్న కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా పోతురాజు ల విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. చెరుకు శ్రీనివాస్ రెడ్డి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు, సకల జనాలు సుఖంగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, నార్సింగి పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, బీసీ సెల్ అధ్యక్షుడు రాజేష్, టీజేఏసి నాయకుడు బాల రాజు గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి బాచి, మండల ఫిషర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, నాయకులు అమర్, తిరుపతి, నరేందర్ యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


కొత్తపల్లిలో అనంత పద్మనాభ స్వామి గార్డెన్ ప్రారంభం



నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని ఆనంతుని కొత్తపల్లి గ్రామంలో సోమవారం అనంత పద్మనాభస్వామి గార్డెన్స్‌ను పాపన్నపేట ఎంపిపి చందన ప్రశాంత్ రెడ్డి ప్రారభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తపల్లి సమీపంలో నూతనంగా గార్డెన్స్‌ను ఏర్పాటు చేయటం. అభినందనీయమన్నారు. మారుమూల గ్రామాల ప్రజలు ఏదేని శుభకార్యాలు చేసుకోవాలంటే పాపన్నపేట, మెదక్,లక్ష్మీనగర్ తదితర గ్రామాలకు వెళ్లి వ్యయ ప్రయాసాలకోర్చే వారని అభిప్రాయపడ్డారు. కొత్తపల్లి గ్రామ ప్రజలకే కాకుండా కొడపాక, చిత్రియాల్, ధనూరా, యూసుఫ్ పేట, కుర్తివాడ తదితర గ్రామ ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గార్డెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ గాండ్ల రమేష్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్, సీనియర్ నాయకులు పి.ప్రశాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, ఏడు పాయల దేవస్థానం మాజీ చైర్మన్ కె.వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ జగన్,మాజీ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి,ఏడు కొండలు,మాజీ జడ్పీటిసి ఎల్.మల్లప్ప,తదితరులు పాల్గొన్నారు.

పాంపల్లి పాఠశాలలో ఘనంగా స్వపరి పాలన



నవతెలంగాణ-కౌడిపల్లి

విద్యార్థులే దేశానికి పునాదులని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాంపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నిర్దేశించి ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలలో నిర్వహించే స్వయం పాలన ద్వారా విద్యార్థులకు కొత్త ఉత్తేజంతోపాటు బాధ్యతలు తెలుస్తాయన్నారు. విద్యార్థులు చక్కగా చదివి తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ స్వయం పాలనలో విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఇందులో భాగంగా ప్రధాన ఉపాధ్యాయురాలుగా మహేందర్, ఉపాధ్యాయులుగా శ్రీచందన, నవ్య శ్రీ, దీక్షిత, భాగ్యశ్రీ, మురారి,దీక్షిత్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు బహుకరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు భవాని విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో అంతర్మథనం

- భారీగా కార్యకర్తలను తీసుకువెళ్లేందుకు మదన్ రెడ్డి కసరత్తు
- కట్టడి చేసేందుకు ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రయత్నాలు
- ఎవరికి వారు రహస్య సమావేశాలు
- 5న మదన్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు ముహూర్తం ఖరారు







నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీలో అంతర్మథనం మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే సునీత రెడ్డి విజయం కోసం అన్ని తానై పనిచేసిన మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి తనకు ఎంపీ టికెట్ ఇస్తానని బీఆర్ఎస్ అధిష్టానం మోసం చేసిందని మనస్థాపనతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. అయితే మదన్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీలో చేరెందుకు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. అయితే సునీతారెడ్డి, మదన్ రెడ్డిలు ఇరువురు బీఆర్ఎస్ నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది .

భారీ స్థాయిలో తీసుకు వెళ్లేందుకు మదన్ రెడ్డి కసరత్తు

బీఆర్ఎస్ అధిష్టానం తనకు ఎంపీ టికెట్ ఇస్తానని మోసం చేసిందని అందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరెందుకు సిద్ధమయ్యారు. అయితే తనతో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఉన్న జడ్పిటిసిలను, ఎంపీపీలను, పిఎసిఎస్ చైర్మన్‌లను, ఎంపీటీసీలను, మాజీ సర్పంచు లతో పాటు బీఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను భారీ సంఖ్యలో తన వెంట తీసుకువెళ్లి బిఆర్ఎస్ పార్టీకి తన సత్తా ఏమిటో చూపించాలని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే మండలాల వారీగా సమావేశాలు నిర్వహించి తనతో పాటు కాంగ్రెస్‌లోకి రావాలని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను ముఖ్య నాయకులను కార్యకర్తలను మదన్ రెడ్డి సంప్రదింపులు జోరుగా జరుపుతున్నట్లు సమాచారం.

కట్టడి చేసేందుకు ఎమ్మెల్యే యత్నాలు

మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఈ నెల ఐదవ తేదీన బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నందున ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులను, నాయకులను వెళ్లనీయకుండా ఎమ్మెల్యే సునీత రెడ్డి గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే మండలాల వారీగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో నాయకులతో కార్యకర్తలతో సమావేశాలం నిర్వహించి కాంగ్రెస్ లోకి వెళ్లొద్దని కట్టడి చేసేందుకు ఎమ్మెల్యే సునీత రెడ్డి గట్టిగా ప్రయత్నాలు సాగిస్తున్నారని సమాచారం.

మదన్ రెడ్డి వెంట వెళ్లేది ఎవరో

మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి వెంట వెళ్ళేది ఎవరోనని నియోజకవర్గంలో భారీగా చర్చ జరుగుతుంది. ఇప్పటికే ఆయన వెంట హత్నూర జడ్పిటిసి అంజనేయులు కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు ఆయనతోపాటు నర్సాపూర్ పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అబీబ్ ఖాన్ ,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, శివంపేట పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌడిపల్లి ఎంపీపీ, జడ్పిటిసి చిలిపి చెడు ఎంపీపీ ,వైసిపి వెల్దుర్తి జడ్పిటిసి కొల్చారం ఎంపీపీ, జడ్పిటిసి తోపాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు వెళ్లనున్నట్లు సమాచారం.

పక్కా ప్రణాళికతో త్రాగు నీటి సరఫరా

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి
- వడ దెబ్బల నియంత్రణ చర్యలు చేపట్టాలి
- సీఎంఆర్ రైస్ డెలివరీ వేగవంతం చేయాలి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



నవతెలంగాణ - మెదక్

రానున్న 2 నెలల పాటు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవి త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మెదక్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్ ఇతర అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉన్నామని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు.

తాగునీటి సరఫరాకుయ చర్యలు చేపట్టాలి

త్రాగునీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీరథ ద్వారా అందుబాటులో ఉన్న వ్యవస్థను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామన్నారు. త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. మిషన్ భగీరథ వ్యవస్థ, స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామస్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో స్థానికంగా ఉన్న వ్యవసాయ మోటార్లను వినియోగించు కోవాలని తెలిపారు. పట్టణాలలో, గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గురించి వాటిని సత్వరం పరిష్కారమయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలు తగ్గి పోతున్నాయని, పట్టణాలు, నగరాలలో, గ్రామీణ ప్రాంతాలలో సైతం ట్యాంకర్లకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, ట్యాంకర్ బుక్ చేసిన వెంటనే సకాలంలో సరఫరా చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ కు తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు. రాబోయే 4 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2203, సాధారణ రకం ధాన్యానికి 2183 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్టులను అప్రమత్తం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీపై కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని తెలిపారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియమించాలని, క్షేత్రస్థాయిలో మరోసారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కగా ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. ప్రతి మండల స్థాయిలో పాఠశాల మౌలిక వసతుల కల్పన పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవో, పాఠశాల నిర్వహణ కమిటీలో ఉన్న స్వశక్తి మహిళా సంఘాల తో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని , ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలకు ఉన్న ప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సూచించారు.

వడదెబ్బలతో జాగ్రత్త

ఎండల తీవ్రత రోజు రోజుకుకు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వడ దెబ్బల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికే ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు నమోదు అవుతున్నాయని, ఏప్రిల్, మే నెలలో ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన మీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. వడ గాల్పులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ గాల్పులు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఈఓ రాధా కిషన్, డిపివో యాదయ్య, డీఎంహెచ్ఓ శ్రీరామ్ మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలి

రైతులకు కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి
ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి
అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వేంకటేశ్వర్లు



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని, రబీ సీజన్ ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలని మెదక్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు(రెవెన్యూ) అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని కొత్తపల్లి, రాజిపేట్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ తూకం చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కేంద్రాలకు తరలించాలని సూచించారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు టోకెన్లు ఇవ్వాలని, దాని ప్రకారం కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఈ సారి ఐరిస్ యంత్రాలు కూడా పంపిస్తామని, ధాన్యం కొనుగోలు చేసినప్పుడు రైతు ఐరిస్ కూడా తీసుకోవాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్ల నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని అదనపు వెంకటేశ్వర్లు వెల్లడించారు. టార్పాలిన్లు ,తూకం వేసే యంత్రాలు ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం చూసే మెషిన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఆయన వెంట అధికారులు రైతులు తదితరులు ఉన్నారు.

భూగర్భ జలాల పెంపుపై అవగాహన



నవతెలంగాణ-నార్సింగి

ఈ ఏడు మార్చి నెలలోనే ఎండలు మండుతున్నాయి. ఈ మధ్యకాలంలో కనబడని నీటి కొరత మళ్ళీ కనబడుతుంది. త్రాగు నీరు, సాగు నీటికి కటకట మొదలయి కరవును తలపిస్తుంది. త్రాగు నీరుతో పాటు సాగు నీటికి కూడా ఇబ్బందులు తలెత్తి, కొంత మంది రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి ట్యాంకర్లతో నీటిని కొని పొలాలలో పారిస్తున్నారు. వేసవి తొలినాళ్ల లోనే ఇలా ఉంటే ఇంకా ముమ్ముందు పరిస్థితి ఎలా ఉంటుందనేది ఆలోచించాల్సిన విషయం. మండల పరిధిలోని పెద్ద తాండాలో భూగర్భ జలాల పెంపుపై వ్యవసాయ అధికారిని ఏఈఓ విజృంభణ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భూగర్భ జలాల స్థాయి పడిపోవడానికి గల కారణాలను, జలాల స్థాయి పెంపు కొరకు తీసుకోవాల్సిన చర్యలను విశదీకరించి వివరించారు. చెట్లను నరకడం, అడవులను ఆక్రమించి వాటి విస్తీర్ణతను తగ్గించడం, చెరువులలో నీరు చేరే కాలువలను మూసి వేయడం వల్ల నీరు భూగర్భంలో చేరలేక పోతుందని అన్నారు. రైతులు ముఖ్యంగా వరి పంటల పైనే ఆధార పడుతున్నారని, వరి పంటకు నీటి అవసరం అధికంగా ఉండడం, దుక్కి దున్నడం నుంచి కోత వరకు అన్ని పనులు యాంత్రిక పద్ధతిలో చేయడం, దానితో పాటు రసాయన ఎరువులను వాడడం భూగర్భ జలాలు అడుగంటి పోవడానికి కారణంగా పేర్కొన్నారు. యాంత్రీకరణ, రాసాయనిక ఎరువుల వాడకం వల్ల భూమి కాలుష్యానికి గురి అయి, భూమి ఉపరి పొరలు మూసుకుని పోతున్నాయని, దాని వల్ల వర్షం నీరు భూమిలోకి ఇంకడం లేదని వివరించారు. నీటిని ఇంకనివ్వ కుండా, ఎక్కువ బోర్లు వేసి బోర్లతో నీటిని తోడుకుంటున్నామని, అందుకే నీటి స్థాయి పడిపోయిందని తెలిపారు. ఒక్క వరి పంట కాకుండా పంట మార్పిడి చేయాలని, బోర్ల వద్ద ఇంకుడు గుంతలు (రీచార్జ్ పిట్స్), నీటి కుంటలు, కందకాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చెట్లను పెంచాలని, అడవులను కాపాడుకోవాలని, ఇళ్లలో కూడా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇప్పుడు మేలుకోక పోతే భావి తరాలకు నీరు అందించలేమని సూచించారు.

ఇరువురిపై కేసు నమోదు చేసిన పోలీసులు

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆదివారం రాత్రి రోడ్డు మీద ఇరు వర్గాలు ఘర్షణ పడగా ఇరు వర్గాలపై నిజాంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. నిజాంపేట ఏఎస్ఐ జైపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం ఇస్సన్న పల్లి గ్రామానికి చెందిన నర్సింలు అనే వ్యక్తిపై మండల కేంద్రానికి చెందిన జీడి చిరంజీవి గౌడ్ కుటుంబ సభ్యులు నలుగురు దాడి చేశారని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. చిరంజీవి కుటుంబ సభ్యుల పై నర్సింలు, నిజాంపేట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు దాడి చేశారని ఫిర్యాదు చేయగా ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇరు వర్గాల వారి ఫిర్యాదుల మేరకు ఇరువర్గాలకు చెందిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ జైపాల్ రెడ్డి తెలిపారు.

కె. వెంకట పూర్‌లో నీటి ఎద్దడి

నవతెలంగాణ- నిజాంపేట : మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామంలో సోమవారం నుండి పెద్దమ్మ కళ్యాణ మహోత్సవం పండగ జరుగుతున్న సందర్భంగా గ్రామంలో నీటి కొరత ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామానికి మిషన్ భగీరథ నీరు సరిపడా రావడం లేదని ఉదయము సాయంత్రం రెండు పూటలా నీటిని విడుదల చేసినట్లయితే సరిపోతుందని గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వెంకటాపూర్ గ్రామంలో నీటి కొరత తీర్చే విధంగా కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు చేతన్ ఎంపిక



నవతెలంగాణ-మద్దూరు

జాతీయస్థాయి సీనియర్ పురుషుల హ్యాండ్ బాల్ పోటీలకు మద్దూరు మండల కేంద్రానికి చెందిన ఆరే చేతన్ ఎంపికైనట్లు మెదక్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల విజయబాబు సోమవారం తెలిపారు. గత నెలలో కరీంనగర్ జిల్లాలో జరిగిన హ్యాండ్‌బాల్ పోటీలలో. మెదక్ జిల్లా జట్టు తరఫున ఆడి మంచి క్రీడా నైపుణ్యం కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. మార్చ్ 31 నుంచి ఏప్రిల్ 4 వరకు బీహార్ రాష్ట్రంలో జరిగే సీనియర్ జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ స్థాయికి చేతన్ ఎంపిక అవడం పట్ల సిద్దిపేట జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కందుకూరు ఉపేందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి దామెర మల్లేశం, స్పోర్ట్స్ అబ్బు కన్వీనర్ పాలసాయిరాం, హ్యాండ్ బాల్ సీనియర్ క్రీడాకారులు, తదితరులు అతన్ని అభినందించారు.

అంగరంగ వైభవంగా బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో కురుమ,గొల్ల కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీ బీరప్ప- కామరాతి, అక్క మహంకాళి, శ్రీ చౌడలమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠ కల్యాణం మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవతలను అలంకరణ చేసి లింగాలను పూజించి దేవాలయం వద్ద పట్నం వేసి అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. అంతకుముందు మహిళలు బోనాలతో ఊరేగింపు చేసి శివసత్తుల పూనకాలు, బీర్ల కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. బీరప్ప కల్యాణోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చి బీరప్ప కల్యాణం పట్నం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరప్ప పండుగకు కథను వీక్షించేందుకు కురుమ, గొల్ల కులస్తులే కాకుండా పలు కులాల ప్రజలు, గ్రామస్తులు, ఇతర భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- రైతులు దళాలరులను ఆశ్రయించవద్దు
- 48 గంటల్లో నేరుగా రైతు ఖాతాలోనే డబ్బులు జమ













నవతెలంగాణ-కొమురవెల్లి

రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని డిపిఎం కిరణ్ కుమార్ రైతులకు సూచించారు. ఐకెపి ఆధ్వర్యంలో సోమవారం గౌరయ్యపల్లిలో ఏ.పీ.ఎం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు పద్మ కనకయ్య, ఎం ఎస్ అధ్యక్షురాలు సంపూర్ణ, వివో కవిత, వి.వో.ఏ యాదగిరి, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిపిఎం విద్యాసాగర్ అన్నారు. మద్దూరు మండలంలోని నర్సాయ్య పల్లి, చేర్యాల మండలంలోని అర్జున్‌పట్ల, గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఏ.పీ ఎం బాబురావుతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే విక్రయించుకోవాలని ఆయన కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చేటప్పుడు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌ను ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు ఇవ్వాలని ఆయన సూచించారు. అదేవిధంగా రేబర్తి పి.ఎ.సి.ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో వల్లంపట్ల కూటిగల్ గ్రామాలలో సీ.ఈ.ఓ బోయిని శ్రీధర్, ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీసీలు సిద్ధి మల్లయ్య, మహేందర్, వివో అధ్యక్షురాలు పోతుగంటి నవనీత, కార్యదర్శి ముస్త్యాల మంజుల, కమిటీ మెంబర్ సుశీల, రైతులు, హమాలీ కార్మికులు, పాల్గొన్నారు

నవతెలంగాణ-దుబ్బాక

పండించిన వరి ధాన్యాన్ని బయట వ్యక్తులకు అమ్మకుండా ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఏపీఎం దాకయ్య అన్నారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం దాకయ్య, ఎంపీఓ నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఏ -గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2203, కామన్ గ్రేడ్ -ధాన్యానికి రూ.2183 మద్దతు ధర అందించారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవంలో పంచాయతీ కార్యదర్శి దీపిక, ఏఈఓ చైతన్య, సీసీ ఆనంద్, వీవోఏ సత్యపాల్,వీవో అధ్యక్షురాలు గొడుగు లత,సౌందర్య,కమిటీ సభ్యులు ఇంద్ర,దేవవ్వ, వెంకటవ్వ, రైతులు యాదయ్య, పోషాద్రి, మల్లారెడ్డి, రాజు, వెంకటరెడ్డి పలువురున్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించాలని ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపీఎం కష్టారెడ్డిలు అన్నారు. సోమవారం మిరు దొడ్డి మండలంలోని ధర్మారం,అక్బర్ పేట భూంపల్లి మండలం అక్బర్‌పేట గ్రామాల్లో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ.గ్రేడ్ ధాన్యానికి రూ2203లు, బి. గ్రేడ్ ధాన్యానికి రూ 2183 లు రూపాయలను అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా దళారులకు అమ్ముకుంటే రైతులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో తప్పని సరిగా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని సూచించారు. రైతులు పండించిన పంటను ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే నేరుగా రైతు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సీసీలు సిద్ధిరాములు, ప్రభాకర్ ఐకెపి సిబ్బంది సత్తిరెడ్డి, పద్మ కవితతో పాటు గ్రామస్తులు వాగులు ఏ.ఈ.ఓ నిర్మల, పంచాయతి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అడిషనల్ డీఆర్డిఓ మధుసూదన్ అన్నారు. సోమవారం మండలంలోని బండారుపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎపిఎం ముగ్దం అలీ, ఎం.పీ.డీవో శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ అధికారి మోహన్, పి.ఆర్.ఏ.ఈ రామకష్టారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర రూ.2203 లు, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2183లు మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టినా తరువాత కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఆరబెట్టిన ధాన్యంలో తేమశాతం 17 మించకుండా ఉండేలా చూడాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల వ్యాప్తంగా 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులందరు ముందుగా ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇవ్వాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు మమతా, స్వర్ణలత, సీ.సీ రజని, సి.ఎ శ్రీనివాస్ రెడ్డి, మంగ, పంచాయతీ కార్యదర్శి అశ్విని, గ్రామ రైతులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని చాట్లపల్లి, జగదేవపూర్ గ్రామాలలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం ఈ యాసంగి సీజన్లో 10,303 ఎకరాలలో వరి సాగు చేయడం జరిగిందని ఇంకొక్క పది పదిహేను రోజుల్లో పంట చేతికి వస్తుందన్నారు. కానీ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తుగానే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. మండలంలో మొత్తం 15 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనిలో 3 ఐకేపీ సెంటర్ల ద్వారా, 12 పిఎసిఎస్ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 11 వ తేది నాటికి అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. వరి మద్దతు ధర క్వింటాలకు రూ.2203/లకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీవో యాదగిరి, ఎంపీఓ శ్రీనివాస వర్మ, ఏపీవో ఆనంద్, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఆర్ ఐ నాగరాజు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కృష్ణమూర్తి, ఖలీల్ పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, పిఎసిఎస్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

సహకరించిన వారికి ధన్యవాదాలు



నవతెలంగాణ-సిద్దిపేట

నిరుపేదలకు సేవచేయడానికి అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్‌గా పనిచేసి, తన పదవీకాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి సౌత్ మల్టిపుల్ జాయింట్ పీఆర్‌ఓ సోమ వనజ ధన్యవాదాలు తెలిపారు. గవర్నర్‌గా ఉన్న సమయంలో చాలామంది నిరుపేదలకు సహాయం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం సౌత్ మల్టిపుల్ జాయింట్ పీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. 2024 - 25 సంవత్సరానికి గవర్నర్‌గా చకిలం బాలచంద్రంని నియమించడం జరిగిందని, తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ వివిధ హోదాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష ఓట్ల మెజారిటీతో నీలం మధు విజయం ఖాయం



నవతెలంగాణ-తొగుట

లక్ష ఓట్ల మెజారిటీతో నీలం మధు విజయం ఖాయమని దుబ్బాక నియోజకవర్గ సేవా దల్ అధ్యక్షుడు తిమ్మకపల్లి మాజీ సర్పంచ్ మధస్ రాములు గౌడు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్, కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి 200 యూనిట్ల ఉచిత కరెంటు పేదలకు ఎంతో దోహద పడుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని నీలం మధును ఎంపిక చేయడం గొప్ప విషయమన్నారు.

రైతులకు కరెంటు కష్టాలు

- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

కరెంటు సక్రమంగా రాక బానుడు భగభగ మండడంతో వేసిన వరి పంటలు పూర్తిగా బీటలు పారాయి. ఆరుకాలం కష్టించి పండించిన పంట చేతి కందే సమయంలో కరెంటు లేక వేసిన బోరు సక్రమంగా పని చేయక వేసిన పంట పూర్తిగా నేల పాలవుతున్నాయి. వరి నాట్లు వేసి కలుపు తీసి మందులు చల్లి అన్ని అయిపోయిన తర్వాత పంట చేతికందే సమయంలో ఒకవైపు ఎండ, మరోవైపు కరెంటు కోత, పంటలపై భానుడి భగభగ మండడంతో పంటలన్నీ ఎండు ముఖం పట్టాయి. నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సి మండలాల కార్యవర్గాల నియామకం



నవతెలంగాణ-సిద్దిపేట

జాతీయ మానవ హక్కుల కమిటీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి పల్లెరాజు, జిల్లా అధ్యక్షులు చంద్రయ్యల ఆధ్వర్యంలో సోమవారం ఆయా మండలాల కార్యవర్గ సమావేశం సిద్దిపేట పట్టణంలో నిర్వహించారు. నూతన మండల కార్యవర్గాలను ఎన్నుకున్నారు. చిన్నకోడూరు మండల అధ్యక్షులుగా శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా మల్లేశం, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షులుగా రాములు, నారాయణరావుపేట మండల అధ్యక్షులుగా బండారు స్వామిలు నియమితు లయ్యారు. వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా అధికార ప్రతినిధి పల్లె రాజు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ సంస్థ అవినీతి, అక్రమాలపై పోరాటం చేస్తుందన్నారు.

ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ



నవతెలంగాణ-దుబ్బాక

త్వరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై పోలింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ గరిమా అగ్రవాల్ పేర్కొన్నారు. సోమవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట మాడల్ స్కూల్ భవనంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులను అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ పరిశీలించారు. 250 మంది పీఓ, ఏపీఓ, 27 మంది సెక్టార్ ఆఫీసర్లకు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని తహసీల్దార్లు నల్ల వెంకట్ రెడ్డి, గోవర్ధన్, జయంత్, శ్రీకాంత్, కరీం, ఎంఈఓ ప్రభుదాస్, పలువురు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న యూత్ కాంగ్రెస్ నాయకుడు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన యూత్ కాంగెస్ నాయకుడు భాషవేణి రాజ్ కుమార్ (23) పురుగుల మందు తాగి ఆదివారం అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రాజ్‌కుమార్ తన సోదరి పెళ్లి చేసి అప్పుల పాలయ్యాడు. కానీ చెల్లెలు పెళ్లయిన తర్వాత డబ్బుల కోసం సోదరి భర్త వేధింపులకు గురి చేయడంతో రాజ్‌కుమార్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది రాజ్ కుమార్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ కాల్ ద్వారా రాజ్‌కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఎట్టకేలకు తపాస్ పల్లి సాగునీరు విడుదల



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలానికి తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి కాలువల ద్వారా సాగునీరు సోమవారం విడుదలైంది. డి4 కెనాల్ ద్వారా కొండపాక మండలంలోని పలు గ్రామాల చెరువులకు సాగునీరు అందుతుంది. కానీ కొద్ది రోజుల క్రితం నీరు రాకుండా మట్టితో అడ్డుకట్ట వేశారు. ఈ విషయంలో రైతులు నాయకులు మట్టి తొలగించడం కోసం వెళ్తుంటే పోలీసులు అడ్డుకొని చర్యలు తీసుకుంటామని ఎలాంటి గొడవలకు దిగవద్దని సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులతో మాట్లాడి మట్టిని తొలగింపు చేశారు. దాంతో సోమవారం నుంచి నీరు విడుదలైంది. కానీ అక్కడక్కడ మట్టి పేరుకుపోవడంతో స్థానిక రైతులు వాటిని తొలగించుకున్నారు. తిమ్మారెడ్డిపల్లి వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్‌సి సెల్ విభాగం అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులతో కలిసి సోమవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాడన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్, పరశురాములు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు రవి, భానుచందర్, బిజెపి మండల కార్యదర్శి మల్లేశం పలువురు రైతులు పాల్గొన్నారు. అడ్డుకట్ట తొలగించడం కోసం జెసిబి ఇచ్చి సహకరించిన పుట్టల వెంకట్‌కు తిమ్మారెడ్డిపల్లి గ్రామస్తులు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

పోలింగ్ విధులను క్షుణ్ణంగా తెలుసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మను చౌదరి



నవతెలంగాణ- సిద్దిపేట

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విధులను క్షుణ్ణంగా తెలుసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ మనుచౌదరి లోక్ సభ ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. సోమవారం మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధి ఎన్నికల ప్రిసైడింగ్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధుల నిర్వహణపై సిద్దిపేట ఆర్డీ.వో ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకసభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఎన్నికల పోలింగ్‌లో పాల్గొనే ప్రతి ఒక్క అధికారి క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. మాక్ పోలింగ్ మొదలుకొని పోలింగ్ ముగింపు వరకు ప్రతి పనిని ఎన్నికల మార్గదర్శ నియమావళి ప్రకారం నిర్వహించి, ధ్రువీకరించాలన్నారు. అవసరమైతే ఈ.వీ.ఎంల రీప్లేస్మెంట్, ఈ.వీ.ఎంల పనితీరు, పిఓ, ఏపిఓ, ఓపిఓల ప్రత్యేక విధులు ఖచ్చితంగా తెలుసుకొని రూల్స్ ప్రకారం పని చేయాలని, అదేవిధంగా ప్రిసైడింగ్ అధికారి డైరీని మెయింటైన్ చేయాలన్నారు. ఎన్నికల పోలింగ్ విధులకు సంబంధించి ఎన్నికల అధికారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అని సౌకర్యాలను పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సదానందం, మాస్టర్ ట్రైనింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-కోహెడ

పంటలు నష్టపోయి సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి రైతుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వంద రోజులలో రెండు లక్షల రుణమాఫీ, కౌలు రైతులకు ఎకరాకు 15 వేల ఇందిరమ్మ రైతు భరోసా, భూమిలేని వ్యవసాయ కూలీలకు 12 వేలు, పంటనష్టపోతె నష్టపరిహారం, పంట కొనుగోలులో క్వింటాలుకు 500 బోనస్ ఇస్తానని హామి ఇచ్చి అమలులో జాప్యం చేస్తున్నారన్నారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ రైతు సమస్యలపై దీక్ష చేపడుతున్నారన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగునీరు అందక పంటలు ఎండిపోయాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిమేరకు రైతు కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. సమగ్ర పంటల భీమాను అమలు చేసి రైతులతో పాటుగా రైతుకూలీలు భూమిలేని రైతులకు బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి నర్సయ్య, జాలిగం రమేష్, మ్యాకాల రజినీకాంత్‌రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్‌యాదవ్, రామంచ రాంచంద్రరెడ్డి, కక్కర్ల దామోదర్, కంది సత్యనారాయణరెడ్డి, బండ సుమన్‌యాదవ్, చిగురు సంజీవరెడ్డి, ఎడమల రాజిరెడ్డి, ఏసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, చేపూరి తిరుపతి, చిట్టిరెడ్డి జైపాల్‌రెడ్డి, గాజుల వేంకటేశ్వర్లు, నాగు అజయ్, కందుకూరు రాములు, ఉత్తునూరు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

- దాతల సహకారంతో ఆలయాభివృద్ధి
- పునరుద్ధరణ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

మల్లన్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, దాతలు సహకరిస్తేనే మల్లన్న దేవాలయం అభివృద్ధి చెందుతుందని ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఆదర్శనగర్, మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన దాసరి శేఖర్ రత్న ప్రశాంతి దంపతులు ఆలయ నిత్య అన్నదాన పథకానికి రూ.50,116 విరాళంగా చెల్లించి రాజ పోషకులుగా సభ్యత్వ రసీదును చైర్మన్ ద్వారా తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్‌తో కలిసి చైర్మన్ మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాలతో త్వరలో ఆలయం వద్ద 120 గదుల ధర్మశాలను నిర్మించనున్నట్లు తెలిపారు. రాజీవ్ రహదారి పాత కమాన్ వద్ద ఆలయ భూమిల్లో భక్తుల కొరకు సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడతామన్నారు. రానున్న రోజుల్లో భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏ.ఈ.ఓ బుద్ధి శ్రీనివాస్, ధర్మకర్త అల్లం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కడియం కులంపై సమగ్ర న్యాయ విచారణ జరపాలి



నవతెలంగాణ -నంగునూరు

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కులంపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని ఎమ్మార్పీ ఎస్.టీ.ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ మాదిగలను మోసం చేస్తూ, అణచివేస్తూ ఎదిగిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కులం ఏమిటో తెలంగాణ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మాజీ మంత్రి తాటికొండ రాజయ్యను ఎదగనియ్యలేదని తెలిపారు. ఆయన పదవి పోవడానికి కారకుడు కడియం శ్రీహరేనని ఆరోపించారు. మాదిగలను కాదని బీఆర్ఎస్ పార్టీలో టికెట్ ఇస్తే గెలిచి కాంగ్రెస్ లో చేరిన కడియం తన బిడ్డ కావ్యకు వరంగల్ ఎంపీ టికెట్ ఇప్పించుకోవడానికి మాదిగలకు టిక్కెట్ దక్కకుండా అడ్డుపడుతూ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కావ్య భర్త ఆంధ్రకు చెందిన ముస్లిమని అతన్ని పెళ్లి చేసుకున్న కడియం కావ్యకు తెలంగాణలో ఏం పని అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు చేర్యాల రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కష్ణ, మండల ప్రధాన కార్యదర్శి దేవులపల్లి బొక్కల రాజు, దేవులపల్లి రాజు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఎల్లమ్మ చెరువులో పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఆర్థిక ఇబ్బందులు తాళలేక హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులో పడి ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అక్కన్నపేట మండలంలోని అంతకపేట గ్రామానికి చెందిన వైద్యం విద్యాసాగర్ (45) మృతి చెందాడు. విద్యాసాగర్ గత కొన్ని సంవత్సరాలుగా హుస్నాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. విద్యుత్ శాఖలో కాంట్రాక్టర్ వద్ద స్పా ట్ బిల్లర్‌గా పని చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో నిత్యం ఆవేదన చెందే వాడు. ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో మనస్థాపానికి గురై ఆదివారం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఇంటి నుంచి వెళ్లిన విద్యాసాగర్ హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులో పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఉదయం వాకింగ్ వెళ్లిన స్థానికులకు చెరువులో మృతదహం కనబడడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు విద్యాసాగర్ మృతదేహంగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. భార్య వర్షిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట మహేష్ తెలిపారు.

కరాటే బెల్ట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట

జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా షోటోకన్ స్టైల్ సిద్దిపేట ఆధ్వర్యంలో స్థానిక అంబిటస్ స్కూల్ లో జరిగిన కరాటే బెల్ట్ ఎక్సమ్‌లో సిద్దిపేట విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు జిల్లా జోనల్ చీఫ్ కరాటే కోచ్ భాగ్యరాజ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కుమిత్తే, కటస్, టీమ్ కట, వెపన్ అంశాలపైన వయసు, బరువు కేటగిరీలుగా పరీక్షలు నిర్వహించగా, బ్రౌన్ వన్ - 5, బ్రౌన్ సెకండ్ - 4, బ్రౌన్ థర్డ్ - 9, పర్పుల్ - 2, బ్లూ - 8, జూనియర్ రెడ్ - 2 , మొత్తం 30 మంది చిన్నారులకు బెల్ట్స్ మరియు సర్టిఫికెట్స్ ప్రదానం చేయడం జరిగిందని తెలిపారు. చిన్నారులను సౌత్ ఇండియా చీఫ్ రాపోల్ సుదర్శన్, జిల్లా చీఫ్ రాచకొండ అంజనేయులు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్, కరాటే మాస్టర్ ప్రవీణ్ , తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

అధికారులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- హుస్నాబాద్ ఆర్డీవో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రామ్మూర్తి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్క అధికారి విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ ఆర్డిఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రామ్మూర్తి అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని మహిళా జూనియర్ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహించే అధికారులకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో అధికారులు నిర్వహించే బాధ్యతలను, చేపట్టే విధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ తాహసిల్దార్ రవీందర్ రెడ్డి , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

- మూడు లక్షలా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం
- జిల్లాలో 418 సెంటర్ లలో ధాన్యం సేకరణ
- జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి







నవతెలంగాణ- కొండపాక

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు సోమవారం మండల పరిధిలోని రవీంద్ర నగర్ గ్రామం లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 418 కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అవసరమైతే కొత్త కేంద్రాలను సైతం ప్రారంభిస్తామని అన్నారు. ఈ సీజన్ లో మూడు లక్షల 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా కొనుగోలు చేస్తామన్నారు. రైతులు నాణ్యమైన ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు. కౌలు రైతులను అధికారులు గుర్తించాలని ఆ గుర్తింపు ద్వారానే ధాన్యాన్ని సేకరించాలన్నారు. ధాన్యాన్ని విక్రయించిన వారం రోజులలో డబ్బులు చెల్లిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం హరీష్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిపిఎం వాసుదేవ్, మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, ఏపీఎం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లింగారావు , కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం, కోడెల మల్లేశం, మంద ఐలయ్య, వెంకటేశం, బుచ్చయ్య తదితరులున్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు ఎంపీడీవో ప్రవీణ్ తెలిపారు. సోమవారం గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు తీసుకొచ్చి విక్రయించుకోవాలని గిట్టుబాటు ధర పొందాలని ఆయన సూచించారు. మార్కెట్లో ధాన్యం తీసుకొచ్చే ముందు పట్టా పాస్ బుక్కులు ఆధార్ కార్డు బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని రావాలని ఆయన సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి. రూ 2203 రూపాలు కాగా, బి గ్రేడ్ కు రూ 21.83 రూపాయలు చెల్లిస్తున్నమని ఆయన అన్నారు. దళారులకు ధాన్యాన్ని విక్రయించొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ రాగి ఫా కర్, ఏపీఎం యాదగిరి, సీసీ రమేష్ రెడ్డి, వివో ఏ రాజమౌళి పాల్గొన్నారు.

నవ తెలంగాణ -రాయపోల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడం కోసం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు దళారులను నమ్మి తక్కువ ధరకు దాన్యం విక్రయించి మోసపోవద్దని, ఐకేపీ, పిఎసిఎస్ ఆధ్వర్యంలో గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు అందరు ఆయా కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలన్నారు. మండల పరిధిలో మొత్తం 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం యాసంగి కాలంలో పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నదాతలు అధైర్యపడవద్దు అన్నారు. రైతులు పంటను కోసిన వెంటనే తమ పొలాల వద్దనే ఆర పెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. అధికారులు ధాన్యం తూకం వేసేటప్పుడు ఒక బస్తాకు 41 కిలోలు మాత్రమే కొనుగోలు చేయాలి అధికంగా తూకం వేసినట్లు తమ దృష్టికి వస్తే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2203/- బి గ్రేడ్ వరి ధాన్యానికి 2183/- రూపాయల మద్దతు ధరను కేటాయించి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు అధైర్యపడవద్దు పండించిన పూర్తిగా ధాన్యాన్ని కొనుగోలు చేసేవరకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దుర్గాప్రసాద్,ఆర్ఐ భాను ప్రకాష్, సీసీలు కిష్టయ్య, ప్రవీణ్ వివోఏ నర్సింలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు రజిత, లావణ్య, కార్యదర్శి లక్ష్మి, హమాలీ కార్మికులు స్వామి, మల్లేశం, శ్రీనివాస్, శివకుమార్, స్వామి,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిది

- మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ



నవతెలంగాణ-చేర్యాల

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ అన్నారు. జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 2 నుంచి 8 వరకు నిర్వహించే రాజ్యాంగ రక్షణ యాత్రకు సంబంధించిన కరపత్రాలను సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సర్వ సత్తాక సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యాంగాన్ని నిర్మించుకున్నామన్నారు. ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు.జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్యాంగ రక్షణ యాత్రకు ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య,విశ్రాంత ఉద్యోగులు పుట్ట యాదయ్య శ్రీరాం మల్లయ్య,సంఘం చేర్యాల పట్టణ అధ్యక్షులు పుట్ట రాజు, యూత్ నియోజకవర్గ ఇంచార్జి పాకనాటి భాస్కర్, గుస్క కిష్టయ్య, అనిమల్ శ్రీధర్, బడుగు అనిల్, కాటం రాజశేఖర్, గుస్క చింటు తదితరులు పాల్గొన్నారు.

నేడు డిస్ట్రిబ్యూటర్ కెనాల్ భూసేకరణ కోసం గ్రామ సభ

నవతెలంగాణ-తొగుట

డిస్టిబ్యూటర్ కెనాల్ భూసేకరణ కోసం గ్రామ సభ నిర్వహించనున్నట్టు పంచాయతీ కార్యదర్శి నర్సిం గరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామ పరిధిలో డిస్టబ్యూటర్ కెనాల్ నిర్మాణం కోసం భూసేకరణ చేసేందుకు మంగళవారం రైతులతో గ్రామ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మల్లన్నసాగర్ కుడి కాలువ నుండి డిస్టబ్యూటర్ 9వ కాలువ నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయని తెలిపారు. 14 మంది రైతుల నుండి 2 ఎకరాల 38 గుంటల కోసం గ్రామ నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాలు జారీచేశారని అన్నారు. సంబంధిత రైతులు ఉదయం 10.30 ని. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ కొనసాగుతుందని, ఇందులో భూములు కోల్పోతున్న రైతులు పాల్గొనాలని సూచించారు.

మద్దూరులో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ, జమదగ్న రాజు, పరశు రాముడు, విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పార్నంది ఆంజనేయ శర్మ, రవీందర్ శర్మ, ముఖేష్ శర్మ, ప్రశాంత్ శర్మ పానుగంటి తిరుపతయ్య, గౌడ సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విద్యాదరి క్షేత్రంలో మూలా నక్షత్ర పూజలు



నవతెలంగాణ-వర్గల్

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో సోమవారం మూలా నక్షత్ర పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు మూల మహోత్సవానికి అంకురార్పణ చేశారు. భక్తులు ఆలయానికి విశేష సంఖ్యలో తరలిరాగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

ధాన్యం విక్రయించండి... మద్దతు ధర పొందండి

- డిపిఎం కరుణాకర్



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని డీపీఎం కరుణాకర్ అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎమ్ విజయనిర్మల, సిసి హనుమంత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని 16 తేమశాతం ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ, 2,223. బి గ్రేడ్ ధాన్యానికి రూ,2183 మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివో లీడర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామిని సన్మానించిన నరేష్



నవతెలంగాణ-గజ్వేల్

జగదేవ్పూర్ మండలం మండలం పీర్లపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్టాపించిన మల్లికార్జున స్వామి ఆలయాన్ని సోమవారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీ దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన జపాన్ కరాటే అసోసియేషన్ సిద్దిపేట జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ బి నరేష్.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ యువతీ యువకులకు ఆత్మారక్షణార్థం కరాటే ఎంతో ముఖ్యమని, ముఖ్యంగా యువతులకు ఈ పోటీ ప్రపంచంలో కరాటే ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో జపాన్ కరాటే అసోసియేషన్ నుంచి శిక్షణ ఇస్తున్నామని దానిని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ సభ్యులు సిహెచ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజారిటీ లక్ష్యంగా పనిచేస్తాం



నవతెలంగాణ - కొండపాక

మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలంతా పనిచేస్తామని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు అంబటి బాలచందర్ గౌడ్ అన్నాడు. సోమవారం కొండపాక లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేదని, ప్రజా వ్యతిరేక విధానాలే అమలు చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రజలంతా బిఆర్ఎస్ పాలన రావాలని చూస్తున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు అంతా కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు దోమల దుర్గాప్రసాద్ ,సాధుపల్లి కనకసేన గౌడ్ , నాయకులు పాండు గౌడ్ ,కొడకండ్ల వెంకటేష్ గౌడ్ ,తిప్పారం హరిశ్ గౌడ్ ,ఉనుగురి జైపాల్ ,పాశం శివ ,తదితరులు పాల్గొన్నారు.

పొద్దు తిరుగుడు రైతులు ఆందోళన చెందవద్దు

- జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నాగరాజు

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాలోని పొద్దు తిరుగుడు రైతులు ఆందోళన చెందవద్దు అని, మరో కొద్ది రోజుల్లో తిరిగి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నాగరాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాకు 2000 క్వింటాళ్లు అదనంగా కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతి లభించినదని తెలిపారు. ఇప్పటి వరకు సిద్దిపేట జిల్లాలో 15,287 క్వింటాల పొద్దు తిరుగుడు పంటను, 1315 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2000 క్వింటాళ్లు తో పాటుగా భవిష్యత్తులో అదనంగా కూడా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు తెలిపారని అన్నారు. జిల్లాలోని పొద్దుతిరుగుడు రైతులు తమ పంటను ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకు అమ్ముకోవద్దని, కొద్ది రోజులలో తిరిగి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయిన తర్వాత ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ ముంచింది..కాంగ్రెస్ సంక్షోభంలోకి నెట్టింది

- రైతు సమస్యలపై బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ అక్రోశం
- రైతు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తహసిల్దార్ కు వినతి



నవతెలంగాణ-బెజ్జంకి

రైతే రాజంటూ..రైతు సంక్షేమమే ధ్యేయమంటూ ప్రగడ్భాలు పలికి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ముంచిందని..అధికారం చేపట్టిన నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, మానకొండూర్ నియోజవర్గ ప్రభారీ బొమ్మ జయ శ్రీ అక్రోశం వెల్లగక్కారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్ వద్ద రైతాంగానికి నెలకొన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్‌తో బొమ్మ జయశ్రీ మండల బీజేపీ శ్రేణులతో కలిసి తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.ఆకారణంగా కురిసిన వడగళ్ల వర్షాలు,నీరందక ఎండిపోయిన పంటలతో నష్టపోయిన రైతాంగాన్ని అదుకునేలా ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం తక్షణమే అందించాలని..వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ఎలాంటి అంక్షలు లేకుండా మద్దతు ధరతో పాటు క్వింటాళుకు రూ.500 బోనస్,రూ.2 లక్షల రుణమాఫీ హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగునీరందక,పంటలు నష్టపోయి రాష్ట్ర రైతాంగం ఆందోళన చెందుతున్నారని రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సూచించారు. మండలాధ్యక్షుడు కొలిపాక రాజు, నాయకులు బండిపెల్లి సత్యనారాయణ,సంగ రవి,శీలం వెంకటేశ్, రామచంద్రం,తూముల రమేశ్ యాదవ్,అజయ్,రవి గుప్తా,బొనగం నరేశ్,రెండ్ల అనిల్,బీరం మహేందర్ రెడ్డి,నాగ భూషణం తదితరులు హజరయ్యారు.

రాజ్యాంగ పునాదులను ధ్వంసం చేస్తున్న కేంద్రం

- మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు విమర్శించారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాజ్యాంగ యాత్ర కర పత్రం అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ న్యాయం స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం మూల స్తంభాలుగా భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించారన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని కేంద్ర ప్రభుత్వ కుట్టలతో విచ్ఛిన్నం చేసేలా చూస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణకై జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మహనీయుల మహోత్సవం లో భాగంగా రాజ్యాంగ రక్షణ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ 2న అలంపూర్ గద్వాలలో ప్రారంభమై అన్ని ఉమ్మడి జిల్లాలు తిరిగి ఏప్రిల్ 8 న గ్రేటర్ హైదరాబాద్ మేడ్చల్ లో ముగుస్తుందన్నారు. ఈ ముగింపు సభలో రాష్ట్ర వ్యాప్తంగా దళితులు బహుజనులు మైనార్టీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోముల బాలయ్య , సావుల వెంకటస్వామి, బూరుగు సతీష్, మెండే వెంకటస్వామి, జెల్ల రమేష్, గొల్లపెల్లి వినోద్, మామిడి శేఖర్ , మ్యాదర స్వామి. బత్తుల సాయికిరణ్. గ్యాడం రమేష్. బందెల రాజయ్య. తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ -నంగునూరు

పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మ కుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల స్థాయి అధికారులు వెల్లడించారు. సోమవారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఐకేపీ, సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు ప్రారంభించారు. ముండ్రాయి, రాజగోపాల్ పేట గ్రామాల్లో ఐకేపీ, నంగునూరు మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203/-బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183/-మద్దతు ధరను ప్రకటించిందన్నారు. తేమ శాతం 17 లోపు ఉండే విధంగా, పొల్లు, తాలు, మట్టి పెళ్ళలు లేకుండా రైతులు చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయ అధికారి గీత, ఐకేపీ ఏపీఎం ఆంజనేయులు, ఐకేపీ సీసీ శ్రీనివాస్, వ్యవసాయ సాయ విస్తరణ అధికారులు అశోక్, సాయి వర్మ, సొసైటీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, సిబ్బంది బాలయ్య, మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

సి వి రామన్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్ లో హుస్నాబాద్ పట్టణంలోని సర్.సి.వి రామన్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. ఈ అబ్యాస్ ఐఐటీ , నీట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో వివిధ విభాగాలలో ప్రథమ, ద్వితీయ, తతీయ ర్యాంకులను సాధించి మొత్తం ఎనిమిది మంది విద్యార్థులు 12 పతకాలు సాధించారు. ఇస్రో శాస్త్రవేత్తల చేతుల మీదుగా పతకాలను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణ రెడ్డి ని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

పొద్దుతిరుగుడు కొనుగోలు కోటా విడుదల చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వం పొద్దుతిరుగుడు కొనుగోలు కోటా విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు సమన్వయ సమితి సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం కోట విడుదల చేసి పొద్దుతిరుగుడు కొనాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట మార్కెట్ యార్డులో నిరసన తెలుపుతున్న రైతులకు బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం రైతులతో కలిసి వారు మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఆరుతడి పంటలను, వాణిజ్య పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించిందని, అందుకే ఎక్కువమంది రైతులు వాణిజ్య పంటలవైపు మల్లారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ కోటా ముగియడంతో సిద్దిపేట మార్కెట్ యార్డులో పొద్దుతిరుగుడు కొనుగోలు నిలిచిపోయాయని అన్నారు. మార్కెట్ యార్డుకు తీసుకువచ్చిన పొద్దుతిరుగుడు కొనుగోలు చేయకపోవడంతో ఇక్కడే పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వ కోటా విడుదల చేసి పొద్దుతిరుగుడు కొనేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దరిపల్లి శ్రీను, నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాలయాల్లో అందని ద్రాక్షగా మారుతున్న విద్య



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ విద్యాలయాల్లో విద్య అందరి దాక్షగా మారుతుందని, పెంచిన ఎగ్జామ్ ఫీజులు తగ్గించాలని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రసాద్ కు వినతిపత్రం అందించినట్లు బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు సాడిమల డేవిడ్ తెలిపారు. సోమవారం ఆయన సిద్దిపేటలో మాట్లాడుతూ అటానమస్ కళాశాలలో పరీక్ష ఫీజులు పెంచడం వల్ల వాటిని చెల్లించలేక పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత సంవత్సరం 2023 లో 1300 ఉన్న పరీక్ష ఫీజు 1700రూపాయలుగా నిర్ణయించారని, ఏకంగా 400 రూపాయలు పెంచడం ద్వారా ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెంచిన ఫీజులను తగ్గించాలని, లేనిపక్షంలో బి డి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు స్వామి, బాను, ప్రియాంక, రుచిత, అమీనా, కవిత, రోహిత్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

- సమాజాన్ని సంఘటిత పరిచే శక్తి ఉపాధ్యాయుడికే ఉంటుంది
- శ్రీ విద్యాదరి క్షేత్ర అధ్యక్షులు దాచేపల్లి వెంకటకృష్ణారావు



నవతెలంగాణ-వర్గల్

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఉన్నతమైనదని, సమాజాన్ని సంఘటిత పరిచే శక్తి కూడా వారికే ఉంటుందని వర్గల్ శ్రీ విద్యాదరి క్షేత్ర అధ్యక్షులు దాచేపల్లి వెంకటకృష్ణా రావు, మాజీ ఎంపీపీ నిమ్మ రంగారెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు శశిధర శర్మ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వలి అహ్మద్, ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఖరీముద్దీన్ అన్నారు. సోమవారం వర్గల్ మండలం నెటూరు ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు నూక లింగమూర్తి ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే గురువులు అంకితభావం, క్రమశిక్షణతో కూడిన చక్కటి విద్యనందిస్తుండగా, ఆ అవకాశాలు సద్వినియోగం చేసుకుంటున్న విద్యార్థులు మంచి భవిష్యత్తు పొందుతున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ప్రతి ఉపాధ్యాయుడు సమాజంలో సంఘజీవి కాగా, సమాజంలోని కట్టుబాట్లకు లోబడి పనిచేస్తూ విద్యార్థులను చైతన్య చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం కనకరాజు అధ్యక్షత వహించగా, ఆయా ఉపాధ్యాయ సంఘ నేతలు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పర్వతం నర్సయ్య, చంద్రారెడ్డి, మల్లికార్జున్, యాదగిరి, రాములు, జెడ్పిటిసి బాలు యాదవ్, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, ఎంపిటిసి షాదుల్లా గౌడ్, తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ గుప్త, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్లు గోపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఉప సర్పంచులు కొండల్ గౌడ్, రమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఆర్బీఐ 99 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం ఆర్.బి.ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి మాట్లాడుతూ 1935 లో ఆర్బిఐ నెలకొల్పడం జరిగిందని అన్నారు. పెద్ద నోట్ల రద్దు పేరుతో మోడీ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నాడన్నారు. రూ.500 రూపాయలను రద్దుచేసి రూ.2000 ఓట్లను తీసుకురావడం అంటే చిన్న నోట్లు రద్దుచేసి పెద్ద నోట్లు తెచ్చినట్టా చిన్నవి తెచ్చినట్ట ప్రజల ఆలోచించాలన్నారు. మోడీ మతతత్వం పేరుతో దేశంలో అధికారంలోకి రావాలని చూస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు , వెన్న రాజు, బొంగొని శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.